# ఆహ్వానం

## కేంద్ర సాహిత్య అకాడమీ
## బెంగళూరు

**కార్యక్రమం: నారీ చేతన - సాహిత్య సభ**

**అంశం: రాయలసీమ రచయిత్రుల కథలు - స్త్రీ జీవిత చిత్రణ**

**వేదిక: ఆర్ట్స్ బ్లాక్ ఆడిటోరియం, ఎస్.వి.యు, తిరుపతి.**

| | | |
|---|---|---|
| తేది, సమయం | : | 21-07-2016, గురువారం, ఉ॥ 10:30 గం॥ |
| ముఖ్య అతిథి | : | **ఆచార్య ఆవుల దామోదరం**, వైస్-ఛాన్సలర్, ఎస్.వి.యు. |
| గౌరవ అతిథి | : | **ఆచార్య మేడసాని దేవరాజులు**, రిజిస్ట్రార్, ఎస్.వి.యు. |
| ఆత్మీయ అతిథి | : | **ఆచార్య కవరపల్లి మునిరత్నం**, ప్రిన్సిపాల్, ఆర్ట్స్ కళాశాల, ఎస్.వి.యు. |
| సభాధ్యక్షులు | : | **ఆచార్య రాచపాళెం చంద్రశేఖర్ రెడ్డి**, సభ్యులు, సాహిత్య అకాడమీ. |

| | పత్ర సమర్పకులు | | అంశం |
|---|---|---|---|
| 1. | **ఆచార్య నూలకుంట మునిరత్నమ్మ**<br>తెలుగు శాఖాధ్యక్షులు, ఎస్.వి.యు | - | 'ఆర్. వసుంధరాదేవి కథలు' |
| 2. | **ఆచార్య మూలె విజయలక్ష్మి**<br>తెలుగు శాఖ, ఎస్.పి.ఎం.వి.వి | - | 'కె. సుభాషిణి కథలు' |
| 3. | **ఆచార్య కొలకలూరి మధుజ్యోతి**<br>తెలుగు శాఖాధ్యక్షులు, ఎస్.పి.ఎం.వి.వి | - | 'నిర్మలారాణి కథలు' |
| 4. | **డాక్టర్ కిన్నెర శ్రీదేవి**<br>తెలుగు శాఖ, డి.యు, కుప్పం | - | 'పుష్పాంజలి కథలు' |
| 5. | **శ్రీమతి ఎం.ఆర్. అరుణకుమారి**<br>రచయిత్రి, చిత్తూరు | - | 'ఆర్. శశికళ కథలు' |


నిర్వహణ

**ఆచార్య రాచుగాల్ల రాజేశ్వరమ్మ**

తెలుగు అధ్యయన శాఖ

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం, తిరుపతి

చరవాణి: 94914 20180

# ప్రస్థావన

ఆధునిక తెలుగు కథానికా సాహిత్యానికి సుమారు 114 సంవత్సరాల చరిత్ర ఉంది. బండారు అచ్చమాంబ, గురజాడ, శ్రీపాద, విశ్వనాథ, చాసో, రావిశాస్త్రి, కొకు, మునిమాణిక్యం వంటి వారి నుండి నేటి వరకూ వందల సంఖ్యలో రచయితలు కథలను వెలువరించారు. వీరికి ఏ మాత్రం తీసిపోకుండా రచయిత్రులు ఇల్లిందుల సరస్వతీదేవి, వాసిరెడ్డి సీతాదేవి, భానుమతి రామకృష్ణ ,శివరాజు సుబ్బలక్ష్మి, ఆచంట శారదాదేవి వంటి వారి నుండి నేటి వరకు వందల సంఖ్యలో కథానికా సాహిత్యాన్ని వెలువరిస్తున్నారు. వీరంతా తమ కథల్లో సమకాలీన జీవితంలోని స్త్రీల స్థితిగతులను, మధ్య తరగతి కుటుంబాల సాధక బాధకాలను ఆవిష్కరించారు.

రాయలసీమ కథానికా రచయిత్రులు కూడా సాహిత్యంలోనూ రచయితలకు ఏ మాత్రం తీసిపోకుండా సమకాలీన సామాజిక వస్తువు నేపథ్యంగా స్త్రీల సమస్యలను చిత్రించడంలోను, సమస్యలను పరిష్కరించడంలోను స్త్రీలు చూపిన తెగువను 1926 నుండే తమ కథల్లో ప్రతిబింబించారు. అలా ప్రతిబింబించిన వారిలో తొలి తరం రచయిత్రులుగా కస్తూరి వెంకటసుబ్బమ్మ, మూండి చెల్లమ్మ, డి.పాపమ్మ, మామిడి రుక్మిణమ్మలను చెప్పుకోవచ్చు. మలితరం కథా రచయిత్రులుగా వాచస్పతి, భాస్కర స్వర్ణాంబ, నాగమణి, చెక్కిలం విజయలక్ష్మి, గల్లా అరుణకుమారి, ఆర్. వసుంధరా దేవి గార్లను పేర్కొనవచ్చు. మూడవ తరం వారిగా పుష్పాంజలి, కె. సుభాషిణి, నిర్మలారాణి, శశికళ, ఎం.ఆర్. అరుణకుమారి, దేవకి మొదలగు వారి పేర్లను చెప్పుకోవచ్చు. వీరందరూ తమ సమకాలీన సమాజంలోని స్త్రీలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను వివిధ పార్శ్వాలలో కథల రూపంలో ఆవిష్కరించారు. ఆయా కథల తీరుతెన్నులను వినిపించడానికి ఈ కార్యక్రమం ఉద్దేశించబడింది. తెలుగు కథానికా రచయితలతో పోలిస్తే రాయలసీమ కథానికా రచయిత్రులు రాశిలో తక్కువగా ఉన్నా, కథానికా నిర్మాణ దక్షతను ప్రదర్శించడంలోనూ, స్త్రీ జీవితాలను చిత్రించిన తీరులోను మిగిలిన ప్రాంతాల రచయిత్రులకు ఏ మాత్రం తీసిపోరు. ఈ ప్రాంత రచయిత్రుల ప్రత్యేకతలను వ్యాసాల రూపంలో పత్ర సమర్పకులు విన్పిస్తారు. విని చర్చించుకోవడానికి ఆహ్వానిస్తున్నాం.

ఆచార్య రాచుగాల్ల రాజేశ్వరమ్మ నిర్వాహకులు